# తొలి వెలుగు

ఆదివారం,
23 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్ డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)


## పూర్తి లాక్‌డౌన్..?



చెన్నై, తొలివెలుగు: కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రాలు నిబంధనల బాట పట్టాయి. ఇప్పటికే పలు రాష్ట్రాలు నైట్ కర్ఫ్యూ విధించాయి. ఇంకొన్ని రాష్ట్రాలు అక్కడి పరిస్థితిని బట్టి తగు చర్యలు చేపడుతున్నాయి. భారీగా పెరుగుతున్న కరోనా కేసులతో తమిళనాడు ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసింది. ఆదివారం పూర్తి లాక్ డౌన్ విధించింది. ఇది శనివారం రాత్రి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వైరల్ న్యూస్..

**ఓపిక నశిస్తే కేంద్రంతో పోరాటమే-KTR**

..

**టీచర్లు,నిరుద్యోగులు, రైతులు,ప్రజలు ఓపిక నశించే మీ మీద పోరాటం చేస్తున్రు.మీరు మీ పోలీసులతో అణిచేస్తున్రు.**

## గులాబీ దత్తన్న?

హైదరాబాద్, తొలివెలుగు:



తెలంగాణ మంత్రి కేటీఆర్.. హర్యానా గవర్నర్ దత్తాత్రేయ రికార్డుపై మనసు పడినట్టుఉన్నారు.కేటీఆర్ఏంటీ? దత్తాత్రేయ రికార్డుపై మనసు పడటం ఏంటి అనుకుంటున్నారా? బీజేపీ నాయకుడుగా ఉన్నసమయంలో దత్తాత్రేయకు ఓ అరుదైన రికార్డు ఉంది. ప్రజల సమస్యలపై,పరిపాలనఅంశాలపై ప్రభుత్వానికి ఆయన వరుసగా లేఖలు రాసేవారు. ఇలా 100లేఖలు రాసి ఓ రికార్డుని క్రియేట్ చేశారు.బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నసమయంలో సెంచరీ కొట్టిన ఆయన మీడియా ప్రతినిధులకు ఆ సమయంలోవిందు కూడా ఇచ్చారు. అప్పట్లో అదో పెద్దవార్తఅయింది.ఇప్పుడు దత్తాత్రేయ రికార్డుపై కేటీఆర్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సీఎస్‌కు నోటీసులు

హైదరాబాద్, తొలివెలుగు:



బండి సంజయ్ జాగరణ దీక్ష ఘటనకు సంబంధించి తెలంగాణ సీఎస్ సోమేష్ కుమార్, హెూంశాఖ ముఖ్య కార్యదర్శికి లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీ నోటీసులు జారీ చేసింది. బండి ఫిర్యాదు నేపథ్యంలో నోటీసులు పంపింది కమిటీ. ఫిబ్రవరి 3న తమ ముందు హాజరు కావాలని స్పష్టం చేసింది. జాగరణ ఘటనపై వివరణ ఇవ్వాలని డీజీపీ, కరీంనగర్ పోలీస్ కమిషనర్, ఏసీపీ, జగిత్యాల డీఎస్పీ, కరీంనగర్ ఇన్ స్పెక్టర్‌కు కూడా లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీ నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే కమిటీ ముందు హాజరైన బండితనవాంగ్మూలాన్నిఇచ్చారు.ఆరోజు జరిగిందంతా వివరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆంగ్ల మీడియం..

### ● ఇదేనా ఆంతర్యం?

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో ఇటీవల ప్రభుత్వ ప్రకటనలు తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నాయి. మొన్న మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నిరుద్యోగులను ఆత్మరక్షణలో పడేసింది. వచ్చే ఏడాది నుంచి అన్ని స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడతామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో నిరుద్యోగులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ ప్రకటనలు గురించి నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్న ప్రతిసారి కేసీఆర్ సర్కార్ ఏదో ఒకకారణం చెప్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని వాపోతున్నారు. ఐదేళ్లుగా టీఆర్టీ కోసం ఎదురు చూస్తున్న ప్రతిసారి తమకు ప్రభుత్వం షాక్‌లు ఇస్తూనే ఉందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తాజాగా ఇంగ్లీష్ మీడియంపైప్రభుత్వం చేసినప్రకటనపై కూడాటీచర్ పోస్టులకు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ముందస్తు ముచ్చట..
## మంత్రిగారి మాట!

సూర్యాపేట, తొలివెలుగు:

కేసీఆర్ మళ్లీ ముందస్తు ఎన్నికలకు వెళ్తున్నారు..అదే వ్యూహంతో ఆయన పావులు కదుపుతున్నారు.. కొద్దిరోజులుగా రాజకీయవర్గాల్లో ముందస్తు ముచ్చటే జరుగుతోంది. మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈమధ్య దీనిపై కామెంట్స్ చేశారు. కేసీఆర్ తీరు చూస్తుంటే ముందస్తు ఖాయమనిఅన్నారు.ఈ నేపథ్యంలో మంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు.ముందస్తుఎన్నికలు వట్టిభ్రమేనని..రాష్ట్రంలో ముందస్తూ ఉండదు..వెనకస్తూ జరగదని తేల్చిచెప్పారు.సూర్యాపేటలో దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటీలు, ట్రై సైకిళ్లు,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఐఏఎస్‌ల బదిలీలు..

### ● రాత్రికి రాత్రే ఉత్తర్వులు

హైదరాబాద్, తొలివెలుగు: రాష్ట్రంలో వరుసగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల బదిలీలు జరుగుతున్నాయి. అదనపు కలెక్టర్ హెూదా.. నాన్ కేడర్ అధికారులను బదిలీ చేయడంతో పాటు.. వెయిటింగ్‌లో ఉన్న వారికి పోస్టింగులను ఇస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా శుక్రవారం రాత్రి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలకు అదనపు కలెక్టర్లను

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



హుజూరాబాద్ ఉప ఎన్నికల వేళ బండి సంజయ్ పాదయాత్ర చేయడం.. దానికి కేసీఆర్ కు దగ్గరగా ఉండే బిల్డర్ పెద్ద మొత్తంలో ఆర్థికంగా సాయం అందించడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు విశ్లేషకులు. అలాగే స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న రవీందర్ సింగ్ విషయంలో ఈటల సానుకూలంగా ఉంటే.. సంజయ్ మాత్రం తమకు సంబంధం లేదని ప్రకటించారు. ఆర్ఎస్ఎస్ నుంచి బీజేపీ ఆర్గనైజ్ సెక్రెటరీగా ఉన్న మంత్రి శ్రీనివాసులుపై బండి మనుషులు నెగెటివ్ కామెంట్స్ చేశారు.. త్వరలో తెలంగాణ బాధ్యతల నుంచి ఆయనను తొలగిస్తారని ప్రచారం కూడా జరిగింది. వీటిపై బీజేపీ శ్రేణుల్లో చర్చ జరుగుతోందని అంటున్నారు విశ్లేషకులు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితంగా ఉండే రాజ్యసభ సభ్యుడు... బీజేపీలో ముఖ్య బాధ్యతలలో ఉన్నవారితో టచ్ లో ఉన్నారనే ప్రచారం ఉంది. వీటితోపాటు సంజయ్ ను కేసీఆర్ పైకి లేపడంపై కూడా బీజేపీలో జోరుగా చర్చ జరుగుతోందని చెబుతున్నారు.

# కోవర్ట్ ఎవరు!

## నిజాం నవాబ్‌ను ఫాలో అవుతున్న కేసీఆర్!

### మూడోసారి అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు

## బీజేపీలోనూ కోవర్టులు!

**బండిని పైకి లేపడం వెనుక అనుమానాలు**
**కమలం శ్రేణుల్లో జోరుగా చర్చ**

హైదరాబాద్, తొలివెలుగు:

తెలంగాణ సీఎం కేసీఆర్ నిజాంనవాబ్‌ను ఫాలో అవుతున్నారా..? కోవర్ట్ పాలిటిక్స్ తో మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారా? హైదరబాద్ సంస్థానాన్ని నిజాం సుదీర్ఘకాలం పాలించి వారుసులకు అప్పగించినట్లే.. కేసీఆర్ కూడా తన తర్వాత వారసులు పాలించాలని అనుకుంటున్నారా? అంటే అవుననే సమాధానం రాజకీయ విశ్లేషకుల నుంచివస్తోంది.దానికి ఆయన అనుసరిస్తున్న విధానాలే నిదర్శనమని చెబుతున్నారు. కట్టడాలపై నిజాం తరహాలో తనముద్ర ఉండేలా కేసీఆర్ ఆసక్తి చూపిస్తున్నారు. అందుకు కొత్త జిల్లాల ఏర్పాటు..కొత్తకలెక్టరేట్ల నిర్మాణం, పాత సచివాలయం కూల్చి కొత్తది నిర్మించడం లాంటి అనేక అంశాలను చూస్తుంటే ఆయన పాలనలో నిజాం నవాబ్ కనపడుతున్నాడని అంటున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

### ● ట్రక్, బస్ ఢీ..
## ఆరుగురి మృతి..!

భువనేశ్వర్, తొలివెలుగు:ఒడిశాలో రోడ్డు ప్రమాదం జరిగింది.బస్,ట్రక్ ఢీకొన్నాయి.ఈఘటనలో ఆరుగురు చనిపోగా 20 మందికి పైగా గాయపడ్డారు. బాలాసోర్ జిల్లాలోని బిదుచక్ సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బొగ్గుతో నిండిన ట్రక్ వేగంగా వచ్చి బస్‌ను ఢీకొట్టింది. దీంతో బస్ బోల్తా పడింది. ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఉడాలా నుంచి భువనేశ్వర్‌కు వెళ్తోందిబస్. విషయం తెలిసిన వెంటనే పోలీసులు స్పాట్ కు చేరుకున్నారు. గ్రామస్తుల సాయంతో గాయపడ్డ వారిని ఆసుపత్రికి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

### ● గోవాలో బీజేపీకి
## మరోషాక్..!

పనాజీ,తొలివెలుగు:అసెంబ్లీ ఎన్నికల వేళ గోవాలో రాజకీయంఒక్కసారిగా వేడెక్కింది. నిన్న మొన్నటి వరకు ఉత్తరప్రదేశ్‌లో వలసల పర్వం చోటుచేసుకోగా ఇప్పుడు గోవాలో అసంతృప్తి నేతలు పార్టీలు వీడుతున్నారు. దివంగత నేత మనోహర్ పారికర్ తనయుడు ఉత్పల్ పార్టీని వీడుతూ షాక్ ఇచ్చిన కొన్ని గంటల్లోనే బీజేపీకి మరో ఎదురుదెబ్బతగిలింది.తానుపార్టీకి రాజీనామా చేస్తున్నానని మాజీ ముఖ్యమంత్రి లక్ష్మీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కన్నుమూసి తెరిచేలోగా..!

హైదరాబాద్, తొలివెలుగు:

పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. రోడ్డు ప్రమాదాలు అదుపు కావడం లేదు. హైదరాబాద్ లో వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. నిన్నపలు చోట్ల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. రాజేంద్రనగర్ పీవీ ఎక్స్ ప్రెస్ పిల్లర్ నంబర్ 296 వద్ద ఓ బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న హైమద్అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.ఎక్స్‌ప్రెస్ వేపై టూ వీలర్స్‌కు అనుమతిలేదు. అటు..మెట్టుగూడ చౌరస్తాలో తెల్లవారు జామున రోడ్డుప్రమాదం జరిగింది.కాంక్రీట్ మిక్సర్ లారీ..మెట్రో పిల్లర్‌ను ఢీకొట్టడంతో డ్రైవర్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## గులాబీ వనంలో 'చీట్'ఫండ్ గోల

వరంగల్, తొలివెలుగు:







రాష్ట్రంలో పేరు మోసిన ఏ దందాను చూసినా టీఆర్ఎస్ నేతల నీడ స్పష్టంగా ఉంటోంది. వరంగల్ గడ్డపై జరుగుతున్న చిట్ ఫండ్ కంపెనీలఇష్యూలోనూ అదేతంతు. గులాబీ ఎమ్మెల్యేల అండదండలతో చిట్ ఫండ్ కంపెనీలు రెచ్చిపోతున్నాయి. డబ్బులు ఇవ్వకుండా బాధితులనుముప్పుతిప్పలుపెడుతున్నాయి. దీంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి. పోలీసులు ఉక్కుపాదంమోపేప్రయత్నం చేసినా పొలిటికల్ పవర్‌తో తప్పించు కుంటున్నారు చిట్‌ఫండ్ నిర్వాహకులు. మొత్తం 10మంది చిట్‌ఫండ్ ఓనర్స్‌పై ఫిర్యాదులు అందితే.. కేవలం ముగ్గురే అరెస్ట్ అయ్యారు. దీన్నిబట్టి కేసులను నీరుగార్చే ప్రయత్నాలు ఏ రేంజ్‌లో జరుగుతున్నాయో అర్థం అవుతోంది. దీనివెనుక ఇద్దరు ఎమ్మెల్యేలు చక్రం తిప్పుతున్నట్లు సమాచారం.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

**జనం నుంచి డబ్బులు వసూలు**
**రియల్ ఎస్టేట్ రంగానికి మళ్లింపు**
**చిట్ ఫండ్ మాఫియా అండర్ టీఆర్ఎస్**
**చిట్టీ ఎత్తుకుని ఏడాది అయినా నో మనీ**
**లే అవుట్ లో ప్లాట్ కొనాలని ఒత్తిడి**
**కమీషన్ల కక్కుర్తిలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

## ధరణి దరిద్రం..

### కాంగ్రెస్ పోరాటం..!

హైదరాబాద్, తొలివెలుగు:

ధరణి పోర్టల్ తీరు కొండనాలుకకి మందేస్తే వున్న నాలుక ఊడిపోయి నట్లుగా వుందని విమర్శించారు ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్. ధరణి వలన ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమావేశం జరిగింది. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడారు శ్రవణ్. ఒక ఆలోచన లేకుండా,చర్చ లేకుండా, ఎవరితో సంప్రదింపులు జరపకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పొగమంచు.. అత్యవసర ల్యాండింగ్

హైదరాబాద్, తొలివెలుగు: శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం అత్యవసర ల్యాండింగ్ అయింది. 45 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి వైజాగ్‌కు బయల్దేరిన విమానం విశాఖలో దట్టమైన పొగమంచు కారణంగా ల్యాండింగ్‌కు ఏటీసీ అధికారులు అనుమతి నిరాకరించారు. కాగా గత కొన్ని రోజులుగా పొగమంచు విపరీతంగాకురుస్తోంది. రన్‌వే కూడా పూర్తిగా కనిపించక పోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కరోనా..కాస్త ఊరట

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో కరోనా మహమ్మారి భయానక వాతావరణం సృష్టిస్తోంది. కొన్నిరోజులుగా మరణాల సంఖ్య కూడా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అయితే.. ఈరోజు కేసులసంఖ్య స్వల్పంగా తగ్గింది. ముందు రోజుకంటే సుమారు 10 వేల కేసులు తక్కువగా నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో 3,37,704 మందికి కరోనా సోకింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 3,89,03,731కి చేరింది. కొత్తగా 488 మంది వైరస్‌తో మృతి చెందారు. ఇప్పటి వరకు ఈ మహమ్మారికి 4,88,884మంది బలైయ్యారు. దేశంలో రోజువారీ పాజిటివిటీ రేటు 17.22 శాతానికి చేరినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలోకరోనా కేసులతోపాటు ప్రతీరోజుఒమిక్రాన్ కేసులు కూడా నమోదవుతున్నాయి. ఇప్పటివరకు 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒమిక్రాన్ కేసులుగుర్తించినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఏపీలో కొత్తగా ఎన్ని..?

అమరావతి, తొలివెలుగు: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి వ్యాప్తి విపరీతంగా ఉంది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 43,763 శాంపిల్స్ పరీక్షించగా 12,926మందికి కరోనా పాజిటివ్‌నిర్ధారణ అయింది. కొత్తగా నమోదు అయిన కేసుల్లో విశాఖ 1,959, చిత్తూరు 1,566, అనంతపురం 1,379,గుంటూరులో 1,212 ప్రకాశంలో 1,001 కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు ఇదే సమయంలో 3,913 మందికరోనానుంచి కోలుకున్నారు. అలాగే ఆరుగురు మృతి చెందారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేసినో పాలిటిక్స్.. వాడి వేడి కౌంటర్స్

గుడివాడ, తొలివెలుగు: ఏపీలో కేసినో వ్యవహారం కాక రేపుతోంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య పంచ్ లు ఓ రేంజ్ లో పేలుతున్నాయి. తన కల్యాణ మంటపంలో కేసినో నిర్వహించానని నిరూపిస్తే సూసైడ్ చేసుకుంటానని మంత్రి కొడాలి నాని సవాల్ చేయగా.. నిజనిర్ధారణ కమిటీని ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలని టీడీపీ నేత బొండా ఉమ ప్రశ్నించారు. కొడాలినానిదొరికిపోయి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు ఉమ. మంత్రి సవాల్ ను స్వీకరిస్తున్నామన్న ఆయన..కేసినోజరిగిందని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎప్పుడు రావాలో చెప్పాలని కౌంటర్ సవాల్ విసిరారు. అంతటితో ఆగకుండా చెరోపెట్రోల్ డబ్బా తెచ్చుకుందాం.. తేల్చుకుందామన్నారు బొండా ఉమ. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గుడివాడలో కేసినో నిర్వహించారని కొడాలి నానిపై ఆరోపణలు వచ్చాయి. దీనిపై స్పందించిన ఆయన నిరూపించాలని సవాల్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ నిజనిర్ధారణ కమిటీ వేసింది. అయితే..కమిటీ సభ్యులు గుడివాడ వెళ్తే.. వారివాహనాలపై దాడి జరిగింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రఘురామ సపోర్ట్ టూ కొడాలి నాని

ఢిల్లీ, తొలివెలుగు:గత రెండు,మూడు రోజులుగా గుడివాడలో క్యాసినో వ్యవహారంపై పెద్ద ఎత్తున రచ్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై రఘురామకృష్ణంరాజు స్పందించారు. క్యాసినో నిర్వహించిన మాట వాస్తవమే. కానీ..ఇందులో కొడాలి ప్రమేయం లేదని, పైనున్న వైసీపీ పెద్దలు ఎవరైనా చేసి ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఏదో ఎటకారంగా చెప్తున్నది కాదు.. క్యాసినోతో కొడాలికి ఎలాంటి సంబంధం లేదనిమనస్ఫూర్తిగా చెప్తున్నానని అన్నారు రఘురామకృష్ణంరాజు. మంత్రి కొడాలి నానికి చెందిన కళ్యాణ మండపంలో ఈ క్యాసినో నిర్వహణ జరిగిందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వీడియోలు,ఫోటోలు బయటకొచ్చాయి. ఈ అంశంపై టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలోఫైర్ అవుతున్నారు. గుడివాడలో గోవాకల్చర్ తీసుకొచ్చారని, యువతని నాశనం చేస్తున్నారని కామెంట్లు పెడుతున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## జగన్‌కు హెచ్చరిక..!

కర్నూలు, తొలివెలుగు: జగన్ సర్కార్‌పై బీజేపీ యుద్ధం ప్రకటించింది. కర్నూలు వేదికగా ప్రజా నిరసన సభ నిర్వహించింది. పార్టీ ముఖ్య నేతలందరూ ఈ సమావేశానికి హాజరయ్యారు. జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ పాల్గొని పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈసందర్భంగా ఆయన ఏపీ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిందన్నారు అరుణ్ సింగ్. అందుకే 1న జీతం, పింఛన్ రావడం లేదని విమర్శించారు. ప్రభుత్వం దివాలా తీసిందంటూ మండిపడ్డారు. మద్యం,ఇసుక మాఫియా కారణంగానే ఖజానాఖాళీఅయిందన్న అరుణ్ సింగ్..జగన్ సర్కార్ పీఆర్సీ ద్వారా వేతనం పెంచకుండా తగ్గించడం ఏంటని ప్రశ్నించారు. జగన్ సర్కార్ ఇప్పటికైనా అధికారం ఇచ్చిన ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అరుణ్ సింగ్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## లతా మంగేష్కర్ ఎలా ఉన్నారు?

ముంబై, తొలివెలుగు: కరోనా కారణంగా ప్రముఖ గాయని లతా మంగేష్కర్ ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. ముంబైలోని బ్రీచ్ కాండీహాస్పిటల్‌లో లతామంగేష్కర్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. తాజాగా లతా మంగేష్కర్ కు చికిత్స చేస్తున్న డాక్టర్ ప్రతిత్ సమదానీ ఆమె ఆరోగ్య పరిస్థితి వివరించారు. లతా మంగేష్కర్ ఇప్పటికీ ఐసీయూలో ఉన్నారని..కానీ హౌఆమె ఆరోగ్యంలో స్వల్ప మెరుగుదల ఉందని తెలిపారు. ఆమెను ఎప్పటికప్పుడు వైద్యులు పర్యవేక్షిస్తున్నారని అసత్య ప్రచారాలు ఎవ్వరూ నమ్మవద్దని అన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# పట్నం బ్యాచ్‌కి.. రిటర్న్ గిఫ్ట్ ఖాయం?





**కాకమీదున్నకొడంగల్ ప్రజలు**
**కాపాడాల్సినవారే కాటేస్తున్నారని ఆగ్రహం**
**మరో వనమాలా..పట్నం మామ హనుమ!**
**వందమంది పోలీసులుంటేగానీ రాని ఎమ్మెల్యే**
**ఏ పనికైనా సారుకు మామూలివ్వాల్సిందేనట!**
**భారీ బందోబస్తే.. ప్రజాదరణకు నిదర్శనం!**

కొడంగల్, తొలివెలుగు:

తెలంగాణలో ముందస్తు ఎన్నికల చర్చ జోరుగా సాగుతోంది. దీంతో ఒక్కో నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేల పని తీరుపై చర్చ జరుగుతోంది. గతంలోఉండేఎమ్మెల్యేకి.. ఇప్పుడు ఉన్నఎమ్మెల్యేకి తేడాలను స్థానిక ప్రజలే గమనిస్తున్నారు. ఈ నేపథ్యంలోకొడంగల్‌నియోజకవర్గం టీఆర్ఎస్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిపై స్థానికంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. నాలుగు కేసులు,ఆరు దాడులు,కబ్జాలు,దౌర్జన్యాలు,వసూళ్లు, బెదిరింపులు ఇవి కొడంగల్‌లో పట్నం నరేందర్ రెడ్డి పాలనలో జరుగుతున్నవి అని వార్తలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే చుట్టూ కొందరు రౌడీలను,కొందరు పోలీసులను పెట్టుకొనిరాక్షసపాలనచేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారం చేతిలో ఉందని పట్నం రౌడీ బ్యాచ్ విర్రవీగిపోతున్నారని అంటున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఎప్పటినుంచో ఉన్నసమస్యలు రేవంత్‌రెడ్డిఎమ్మెల్యేఅయ్యాక పరిష్కారం దిశగా వెళ్లాయని.. 2018లో పట్నం నరేందర్ రెడ్డి గెలిచాక మళ్ళీ ఆ సమస్యలు అలాగే ఉండిపోయాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రేవంత్ రెడ్డిని ఓడించి పట్నం నరేందర్ రెడ్డినిగెలిపించిన కొడంగల్ ప్రజలకు పట్నం రౌడీ బ్యాచ్ రిటర్న్‌గిఫ్ట్ ఇస్తోందని.. ఫన్నీగా మాట్లాడుకుంటున్నారు. ఆలస్యంగా మేలుకున్న ప్రజలు ఇప్పుడిప్పుడే తిరగబడటం మొదలు పెట్టారని.. 1500 జనాభా ఉన్నహకీంపేట్ గ్రామానికి 100 మంది పోలీసులతో రావాల్సిన పరిస్థితి ఎమ్మెల్యేకి ఏర్పడిందని అంటున్నారు. కొడంగల్‌లో పట్నంకు ఉన్న ప్రజా మద్దతు ఏంటో చెప్పడానికి ఈ ఒక్క ఘటన సరిపోతుందని కాంగ్రెస్ కేడర్‌సెటైర్లు వేస్తున్నారు. రౌడీయిజం నమ్ముకున్నస్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు చుక్కలు చూపిస్తున్నారనిగుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే మామ హనుమంతరెడ్డి స్థానికంగా మరో వనమా రాఘవలా తయారయ్యారని అంటున్నారు. హనుమంతురెడ్డి అరాచకాలు భరించలేక సొంత గ్రామ ప్రజలు రెండు సార్లు తరిమికొడితే కోస్గి పోలీస్ స్టేషన్‌లో తలదాచుకున్నాడని సమాచారం. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి గ్రామాల్లోకి వచ్చే ధైర్యం లేక వందల మంది పోలీస్ బందోబస్తుతో దండయాత్ర చేస్తు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## గద్దె దించడం ఖాయం

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో కరోనాను కట్టడి చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని బీజేపీ నాయకురాలు విజయశాంతి విమర్శించారు. కేసులు రోజురోజుకీ పెరుగుతూ ప్రజలను కలవరపెడుతోంటే కేసీఆర్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయకుండా మొదటి డోసు వ్యాక్సినేషన్ 100 శాతం, రెండవ డోసు 80 శాతం పూర్తి చేశామని ప్రభుత్వం అబద్దాలు చెప్పడం సిగ్గుచేటని ఆమె ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కరోనా ఆంక్షలు గాలికొదిలేసిన ప్రభుత్వం మద్యం అమ్మకాలపై దృష్టి పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్రంలో సామాన్య ప్రజలతో పాటు, వైద్య సిబ్బంది సైతంకరోనా బారినపడుతున్నారని..ఇటీవల మరణాలు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆ ఛాలెంజ్‌తో.. హాస్పిటల్‌కే!

వాషింగ్టన్, తొలివెలుగు:

ఇటీవలసోషల్‌మీడియాఛాలెంజ్‌లు ఎక్కువగా ట్రెండ్ అవుతున్నాయి. కొన్ని ఛాలెంజ్‌లు పర్యావరణానికి అనుకూలంగా ఉంటూ మంచి చేసేవిగా ఉంటే.. కొన్నిమాత్రం ప్రాణాలు హరించేలా ఉంటున్నాయి. కొన్నాళ్లుగా చిప్ ఛాలెంజ్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ బంగాళదుంప చిప్స్‌లో ఒక చిప్ ఘాటుగా ఉంటుంది. దీన్ని తినడం గురించే ఈ చిప్ ఛాలెంజ్. అయితే.. ఈ




ఛాలెంజ్‌లో పాల్గొని ముగ్గురు స్కూల్ విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన అమెరికాలోని కాలిఫోర్నియాలోచోటుచేసుకుంది. శాక్రమెంటో సమీపంలోనిలోడి హైస్కూల్‌కు చెందిన కొంతమంది

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# వారసులొచ్చారు

**సిద్ధం అయిన జానారెడ్డి కుమారులు**
**సాగర్ నుండి ఒకరు.. మరి మరొకరు?**
**రేవంత్‌తో వరస భేటీలు.. ఫలించేనా..?**

నల్గొండ, తొలివెలుగు:

ఆస్తిపాస్తులకు వారసులను ప్రకటించినట్టు.. రాజకీయాన్నికూడా వారసత్వంగా ప్రకటించుకుంటున్నారు నాయకులు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని రాష్ట్ర రాజకీయాల్లో జానారెడ్డి వారసులు దూకుడు పెంచారు. ఇంతకాలం తండ్రికి వెనుక ఉంటూ పనిచేస్తూ వచ్చిన రఘువీర్ రెడ్డి,జయవీర్ రెడ్డిలు ఇప్పుడు పొలిటికల్ స్క్రీన్ పై కనిపించడం స్టార్ట్ చేశారు. ఎప్పుడైతే నాగార్జున సాగర్ ఉపఎన్నికలో తాను ఇంకా పోటీ చేయనని జానారెడ్డి చెప్పారో..అప్పటినుంచే ఆయన వారసులు దూకుడుగా పనిచేయడం మొదలుపెట్టారనే వాదనలు వినిపిస్తున్నాయి. అప్పుడు..ఆఉపఎన్నికలోనే తండ్రి స్థానంలో వారసులు పోటీ చేస్తారని ప్రచారం జోరుగా జరిగింది. కానీ..కాంగ్రెస్ అధిష్టానంమాత్రం జానారెడ్డినే డైరక్ట్‌గా బరిలో దిగాలని కోరడంతో..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మెరుపు దాడి.. 100 మంది మృతి

సనా, తొలివెలుగు:

అబుదాబిలోని అంతర్జాతీయ విమానాశ్రయంపై నాలుగు రోజుల క్రితం దాడి చేసిన హౌతీ తిరుగుబాటు దారులు భారీ మూల్యం చెల్లించుకున్నారు. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారుల స్థావరాలపై సౌదీఅరేబియా దళాలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ వైమానిక దాడుల్లో 100 మంది ప్రాణాలు కోల్పోగా..200 మందికి పైగా గాయపడ్డారని హౌతీ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోని కూడా హౌతీలు విడుదల చేశారు. శిథిల భవనాలు, సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బంది ఈ వీడియోలో కనిపిస్తారు. జైలుపై జరిగిన వైమానిక దాడిలో70మంది ఖైదీలు చనిపోయారని హౌతీ తిరుగుబాటు ప్రభుత్వ ఆరోగ్య మంత్రి తహా అల్ మోటావకేల్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వీడే.. ఆ చోరుడు

హైదరాబాద్, తొలివెలుగు: హైదరాబాద్ లో ఇటీవల చైన్ స్నాచింగ్స్ తీవ్ర కలకలం రేపాయి. ఈ నెల 19న ఒక్కరోజే వరుస ఘటనలు పోలీసులకు పెద్ద సవాల్ గా మారాయి. అయితే.. ఈ దొంగతనానికి పాల్పడిన దుండగుడిని పోలీసులు గుర్తించారు. నిందితుడు రాజస్తాన్‌కు చెందిన ఉమేష్ ఖతిక్ అని సైబరాబాద్ SOT పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉమేష్ ఖతిక్ కోసం పోలీసులు గుజరాత్, మహారాష్ట్రల్లో గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి అహ్మదాబాద్ లో అరెస్ట్ చేశారు. నిందితుడు ఈ నెల 19న ఒక్క రోజే హైదరాబాద్‌లో పలుచోట్ల స్నాచింగ్‌లతో ఉమేష్ కలకలం సృష్టించాడు. ఆ ముందురోజు హైదరాబాద్‌కు వచ్చిన ఉమేష్.. బుధవారం ఉదయం నుంచి పక్కాప్లాన్‌తోసాయంత్రంలోపుఐదుచైన్‌లు దొంగతనం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అది పోయింది.. ఇది చుట్టుకుంది!

హైదరాబాద్, తొలివెలుగు:









రాష్ట్రంలో హుజూరాబాద్ ఉప ఎన్నికలోగెలిచేందుకు దళితబంధుపై కమిట్ అయిన కేసీఆర్‌కు.. అంతా ఇంతా అయి గాలికిపోయే తీగ మెడకు చుట్టుకున్నంత పని అయిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒక్క ఉప ఎన్నికను దృష్టిలో పెట్టుకొని దళితబంధును ప్రకటించారుసీఎంకేసీఆర్. పైలట్ ప్రాజెక్ట్‌గా నాలుగు మండలాలకు మొదట్లో అమలు చేస్తున్నట్టు ప్రకటించారు. కానీ.. రాష్ట్రంలో ఒక్క నాలుగు మండలాలు మాత్రమే ఉన్నాయా..ఇస్తే రాష్ట్రమంతా ఇవ్వాలని ప్రతిపక్షాలు ఆందోళనలకు దిగాయి. దానికి దళిత సంఘాల మద్దతు కూడాతోడవడంతో పోరు ఊపందుకుంది. దీంతో ఎన్ని జిమ్మిక్కులు చేసినా..ఎన్నిపథకాలు ప్రవేశ పెట్టినా చివరకు ఇగ ప్రజలు నమ్మేట్టు లేరనే విషయం కేసీఆర్‌కు అర్థం అయినట్టుంది పాపం.. అందుకే రాష్ట్రం అంతా దళితబంధు అని కొత్త నాటకాన్ని తెర మీదికి తీసుకొచ్చిందని అంటున్నారు ప్రతిపక్ష నాయకులు. ఇదిఇలాఉంటే..దళితబంధు అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది కేసీఆర్ సర్కార్. రాష్ట్రంలోని 118 శాసన సభ నియోజక వర్గాల్లో ఈ పథకం అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రతీ నియోజకవర్గంలో ఒక కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని.. 100 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని నిర్ణయించింది. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెలలో 100 శాతం గ్రౌండింగ్ చేయాలని పేర్కొంది. స్థానిక శాసన సభ్యుల

**హుజూరాబాద్ పోయింది..తలనొప్పి మిగిలింది**
**ఎరక్కపోయి ఇరుక్కున సారువారు!**
**రాష్ట్రమంతా దళితబంధు ఎలా..?**
**దశలవారీగా అమలుకు యత్నాలు !**
**కానీ నిధులెలా..అని ఆర్థికవేత్తల అనుమానం**
**అంతటా ఇవ్వాల్సిందే అని విపక్షాల డిమాండ్**
**అమలుకు..కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్**

**పూర్తి కథనం..** https://tolivelugu.com/